RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 04 సంచిక: 04 పేజీలు: 12 సోమవారం 09 జూన్ 2025

# ఇది మన.. నారీ శక్తి!

## మహిళా సాధికారతపై ప్రధాని మోదీ కీలక ట్వీట్



ప్రజా గొంతుక డెస్క్ 11 సంవత్సరాలుగా.. దేశంలో మహిళల హెూదా, సాధికారతను దగ్గర నుంచి చూసింది. 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో మొదలైన ఈ సంక్షేమ చర్యలు..ఇప్పుడు యావత్ దేశమంతా ఉద్యమంగా, దేశాభివృద్ధి ప్రయాణంలో మహిళలను కేంద్రబిందువుగా ఉంచే విప్లవంగా మారింది. ఈ విధానం మహిళా అభివృద్ధి నుంచి మహిళా నేతృత్వంలోని అభివృద్ధిగా మారింది. మహిళలను లబ్ధిదారులుగా మాత్రమే కాకుండా, నాయకులుగా, ఆవిష్కర్తలుగా, నిర్ణయాధికారులుగా సాధికారత కల్పిస్తోంది. ఇదిలా ఉంటే మహిళా సాధికారతపై ప్రధాని మోదీ తాజాగా ట్వీట్ చేశారు.'గత 11 సంవత్సరాలుగా, ఎన్డీఏ ప్రభుత్వం మహిళల నేతృత్వంలోని అభివృద్ధిని పునర్నిర్వచించింది. స్వచ్ఛ భారత్ ద్వారా గౌరవాన్ని నిర్ధారించడం నుంచి జన్ధన్ ఖాతాల ద్వారా ఆర్థిక చేరిక వరకు వివిధ కార్యక్రమాలు, మన నారీ శక్తిని శక్తివంతం చేయడంపై దృష్టి సారించాయి. ఉజ్వల యోజన ద్వారా అనేక ఇళ్లకు ఫ్రీ సిలిండర్స్ అందాయి. ముద్రా రుణాలు లక్షలాది మంది మహిళా వ్యవస్థాపకులు తమ కలలను సాకారం చేసుకోవడానికి వీలు కల్పించాయి. ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో మహిళల పేరుతో ఇళ్ళు.. బేటీ బచావో బేటీ పఢావో ఆడపిల్లలను రక్షించడానికి జాతీయ ఉద్యమాన్ని రగిలించింది. మన తల్లులు, సోదరీమణులు, కుమార్తెలు ప్రతి అడుగులోనూ ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన సమయాలను చూశారు.

# రాజ్‌భవన్‌లో కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం

ప్రజా గొంతుక డెస్క్ రాజ్‌భవన్‌లో కొత్త మంత్రులు మధ్యాహ్నం 12:19 గంటలకు ప్రమాణ స్వీకారం చేశారు. వారితో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు.కొత్త మంత్రులుగా వాకిటి శ్రీహరి ముదిరాజ్ (మక్తల్), గడ్డం వివేక్ (చెన్నూరు), అడ్లూరి లక్ష్మణ్(ధర్మపురి) ప్రమాణం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు.ఎస్సీ మాల సామాజిక వర్గం నుంచి వివేక్.. మాదిగ సామాజికవర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు అవకాశం లభించింది. బీసీ ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి వాకిటి శ్రీహరికి అవకాశం దక్కింది. ప్రమాణం చేసిన ముగ్గురు మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు.



# జగన్ క్షమాపణలు చెప్పాలి

ప్రజా గొంతుక డెస్క్ సాక్షి మీడియాలో రాజధాని అమరావతిలోని ఆడబిడ్డలను అవమానించిన వారిని ఉపేక్షించేది లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.రాజధాని అమరావతిలోని మహిళలపై సాక్షి మీడియాలో ప్రసారమైన అనుచిత వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



# లుక్ మార్చిన పవన్ కళ్యాణ్

ప్రజా గొంతుక డెస్క్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కొత్త లుక్‌లో దర్శనమిచ్చారు. రాజాగా పెనమలూరు మండలంలో ఒక సెలూన్ షాప్ ఓపెనింగ్‌కు ఆయన హాజరయ్యారు. 'కొనిక' పేరుతో పెనమలూరు మండలంలో ఏర్పాటు చేసిన సెలూన్‌ను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.పవన్ కళ్యాణ్ ఈ ప్రారంభోత్సవానికి సాదాసీదాగా ఒక టీ-షర్ట్ ధరించి రావడం హాట్ టాపిక్‌గా మారింది.



# దత్తాత్రేయది ఆదర్శ రాజకీయ జీవితం




ప్రజా గొంతుక డెస్క్ హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయది పేరుకు హిందుత్వం మతం భారతీయమని వ్యాఖ్యానించారు.హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం ఇవాళ (ఆదివారం) జరిగింది. 'ప్రజల కథే నా ఆత్మకథ' పేరుతో దత్తాత్రేయ పుస్తకం రచించారుదత్తాత్రేయను దత్తన్న అని అభిమానంగా పిలుచుకుంటారన్నారు.

# ఏపీలో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం..




ప్రజా గొంతుక డెస్క్ రాజధాని అమరావతిలో దేశంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం నిర్మించాలని ఆంధ్రాక్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) నిర్ణయించిన సంగతి తెలిసిందే.అమరావతిలో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం నిర్మించే ఆలోచనలో ఉన్నట్లు కేశినేని చిన్ని తెలిపారు.అమరావతిలో నిర్మించే స్పోర్ట్స్ సిటీలోనే క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని వెల్లడించారు. ఈ విషయమై ఐసీసీ, బీసీసీఐతో ఇప్పటికే చర్చించామని.. వారి ఆమోదం కూడా తీసుకున్నట్లు కేశినేని శివనాథ్ వెల్లడించారు. అమరావతి ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్మిస్తామన్న ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని.. స్టేడియం కోసం 65 ఎకరాల భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాల తరువాత తదుపరి కార్యాచరణ ఉంటుందని తెలిపారు.



# సర్వదర్శనం టోకెన్ల కోసం భక్తుల అవస్థలు

ప్రజా గొంతుక డెస్క్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని సమయ నిర్దేశిత సర్వదర్శనం క్యూలైన్‌లో వెళ్లి దర్శించుకునేలా తితిదే అందిస్తున్న టోకెన్లు పొందేందుకు భక్తులకు చాంతాడంత క్యూలైన్లు తప్పడం లేదు.తితిదే ఈ టోకెన్లను తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం, భూదేవి కాంప్లెక్స్‌లలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా జారీచేస్తోంది. భూదేవి కాంప్లెక్స్ కౌంటర్ వద్ద శాశ్వత షెడ్ల క్యూలైన్లోకి వెళ్లడానికి భక్తులు శనివారం ఉదయం 11 గంటల నుంచే ఎండలో నిరీక్షించారు. మధ్యాహ్నం 12.30కి సిబ్బంది గేట్లు తీయగా, భక్తులంతా ఒక్కసారిగా లోపలికి చొచ్చుకెళ్లడంతో తోపులాట జరిగింది. చిన్నారులు, వృద్ధులు అల్లాడిపోయారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 09 జూన్ 2025

## మాదిగ సామాజిక వర్గానికి గౌరవం కల్పించిన

# కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు

### కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట్ల సునీల్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ధర్మపురి ఎమ్మెల్యే, మాదిగ జాతి ముద్దుబిడ్డ అడ్లూరి లక్ష్మణ్ కి రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రి పదవి కట్టబెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, మాదిగ వర్గానికి గౌరవం కల్పించింది. గత పదేళ్ల దొర పాలనలో మాదిగలకు ఎలాంటి గుర్తింపు రాకుండా పోయిన సమస్యను కేవలం 18 నెలల కాంగ్రెస్ పాలనలో పరిష్కరించడంపై మా దళిత మాదిగ వర్గం తరపున ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి ఎన్. రేవంత్ రెడ్డి,అలాగే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట్ల సునీల్ కుమార్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణలో గిరిజన విద్యార్థుల విద్యా పరిస్థితి

### ఏబీవీపీ రాష్ట్ర నాయకులు యం. రమేష్ నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- తెలంగాణ రాష్ట్రంలో గిరిజన విద్యార్థుల పరిస్థితి మరింత అభ్యుదయ దిశగా తీసుకెళ్లడానికి ప్రభుత్వం సుదీర్ఘ కాలంగా ప్రయత్నాలు చేస్తోందని, అయితే ఇంకా చాలాకాలం ప్రయత్నాలు అవసరమని ఏబీవీపీ రాష్ట్ర నాయకులు యం.రమేష్ నాయక్ పేర్కొన్నారు. కొండా రెడ్డి, గోండు, చెంచు, లంబాడి, కోయ వంటి గిరిజన సమూహాల జీవన విధానం ప్రకృతి ఆధారంగా ఉన్నప్పటికీ, విద్యా రంగంలో వారు వెనుకబడి ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వలస జీవన విధానం, తల్లిదండ్రుల అవగాహన లోపం, భౌతిక వసతుల కొరత, పాఠశాలల్లో సిబ్బంది లేకపోవడం తదితర అంశాలు విద్యారంగాన్ని ప్రభావితం చేస్తున్నాయని అన్నారు.వారికి ప్రభుత్వం హాస్టల్స్, గురుకుల పాఠశాలలు, "ఆశ్రిత గురుకుల పాఠశాలలు" వంటి పథకాలు అందుబాటులో ఉంచినప్పటికీ, హాస్టల్ భద్రత, ఆహార నాణ్యత, ఉపాధ్యాయుల కొరత సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన అవసరముందని పేర్కొన్నారు.భాషా సమస్యల కారణంగా గిరిజన విద్యార్థులు తరగతుల్లో సరైన అభివృద్ధి పొందలేకపోతున్నారని, అందుకే "బహుభాషా మోడల్"ను అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. డ్రాప్ అవుట్ రేటు తగ్గించడానికి ప్రత్యేక శిక్షణా కేంద్రాలు, మహిళా విద్యపై ప్రత్యేక దృష్టి అవసరమని రమేష్ నాయక్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు కొన్నిచోట్ల విస్తరించడం లేకపోవడం వల్ల సమస్యలు పరిష్కారం కావడం ఆలస్యమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, ఆహారం, ఉపాధి శిక్షణకు మరింత ప్రాధాన్యం కల్పించాలని, స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. "గిరిజన సమాజం అభివృద్ధి చెందాలంటే, వారి సంస్కృతి, భాష, జీవన విధానాన్ని పాఠ్యాంశాల్లో చేర్చడం, ఉపాధ్యాయుల శిక్షణ, గ్రామస్థాయిలో విద్యా చైతన్యం పెంపుదల తప్పనిసరి," అని రమేష్ నాయక్ స్పష్టం చేశారు. వారు చివరిగా, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ "గిరిజన విద్యార్థుల ఆశయాలు, కలలు, భవిష్యత్తు ప్రతిభకు విద్యావ్యవస్థ శక్తివంతమైన వేదికగా మారేలా చూడాలి" అని అన్నారు.




# ఉద్యమకారుడికి దక్కిన మంత్రి పదవి.

### హర్షం వ్యక్తం చేసిన సంగిశెట్టి



భువనగిరి జూన్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి.రాష్ట్ర మంత్రివర్గంలోకి తెలంగాణ సాధన పోరాటంలో పార్లమెంటు సాక్షిగా రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసినా వ్యక్తిలో ముందు వరుసలో ఉన్న వివేక్ వెంకటస్వామినీ మంత్రివర్గంలోకి తీసుకోవడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ హర్షం వ్యక్తం చేశారు ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వివేక్ వెంకటస్వామి పార్లమెంటు సభ్యుడిగా పార్లమెంట్ సాక్షిగా రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన వ్యక్తులో ముందు వరుసలో ఉంటారని ఆయన కొనియాడారు ఉద్యమకారునికి మంత్రి పదవులు అవకాశం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అట్లనే ఉద్యమకారులు కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

# పేదవారికి గూడు నీడ కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### తొర్పునూరి లింగస్వామి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఇండ్ల మంజూరి పత్రములు పొందిన లబ్ధిదారులు ఆదివారం రోజున ఎల్లంబావి గ్రామంలో లబ్ధిదారులు తమ తమ ఇండ్ల స్థలాలలో భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగినది.ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు తొర్పునూరి లింగస్వామి గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం లో పేదవారి ఇంటి కల కలగానే మిగిలిపోయిందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే పేదవారికి కూడు,గూడు,నీడ కల్పిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.ఇచ్చిన మాటను తప్పకుండ అమలుచేసి పేదల పక్షాన నిలబడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని,కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎల్లంబావి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు:కంది రవి కాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కంది జంగమ్మ భూపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ గుర్రం కొండయ్య,,శివ భక్త మార్కండేయ పూజిత శివాలయం అధ్యక్షులు పాలాభిక్షపతి, కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గంజి కృష్ణ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బడుగు అశోక్, తొర్పునూరి లింగస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర ఆన బత్తుల ఉపేందర్,చౌటుప్పల్ మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బాలం పవన్ ,బాలం శంకరయ్య, బాలం జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో డాక్టరేట్ పొందిన

# గడ్డం ఝాన్సీ కి ఘన సన్మానం



ప్రజా గొంతుక జూన్ 8 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండజాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ లో డాక్టరేట్ పొందిన గడ్డం ఝాన్సీ కి ఘణసన్మానం దేవరకొండ పట్టణంలో స్థానిక గ్రంథాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘంఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ విభాగంలో లిథియం అయాన్ పైన విశ్లేషణ చేసినందుకుగాను ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ ప్రొఫెసర్ పి సతీష్ గైడ్ ఆధ్వర్యంలోచేసిన పరిశోధనలకు గాను గడ్డం ఝాన్సీ డాక్టరెట్ అందుకున్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం దేవరకొండలి ఆధ్వర్యంలో ఈ ప్రతిభ సాధించిన గడ్డం ఝాన్సీ శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మా బీసీ జాతి ఆడపడుచు ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ పొందారు మాకు చాలా గర్వకారణం అని కొనియాడారు. ఆమె ఆత్మ విశ్వాసమే ఆమె ఉన్నత స్థానానికి చేర్చిందనిఅసిస్టెంట్ ప్రొఫెసర్ గా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ సమాజానికి సంఘానికి సమాజ శ్రేయస్సుకు తోడ్పడుతూ దేశానికి ఆదర్శంగా ఉండాలని కోరారు.రిటైర్డ్ ఉస్మానియా యూనివర్సిటీ విసి రామచంద్రం పొనుగూరి లింగయ్య , పగిడిమర్రి సత్యమూర్తి ,ఎం.డి రంజాన్ బేక్, పున్న వెంకటేష్ నేత, లౌడియా భాషా నాయక్, మాకం చంద్రమౌళి , ఎండి ఖాదర్ బాబా, సిగ శ్రీనివాస్, గడ్డం బిక్షమయ్య , లైబ్రరియన్ శారద , బీసీ సంక్షేమ సంఘం సభ్యులు ,బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు

## భౌతికకాయానికి పూలమాల వేసి,నివాళులు అర్పించిన...

### గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు,



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 8 (ప్రజా గొంతుక):గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెరగ్రామంలో మంగలి శంకరమ్మ అనారోగ్యంతో మృతిచెందింది..వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి,ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట,నూర్ పాషా,డి.శేఖర్ నాయుడు,బాసు గోపాల్,సామెలు,మంగలి ఆంజనేయులు,నర్సప్ప,మంగలి భీమన్న,మన్సూర్,మంగలి మంజునాథ్,గోవర్ధన్,మంగలి రఘు,చిన్న గిరప్ప,సిద్దు,కామేష్ మరియు తదితరులు ఉన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన...

౧-మాజీ జడ్పీటీసీ, శ్యామల,
౧-గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిహనుమంతు నాయుడు,



జోగులాంబ గద్వాల జిల్లా జూన్ 8( ప్రజా గొంతుక): గద్వాల పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాఘవేంద్ర రెడ్డి నూతన గృహప్రవేశానికి హాజరై,పూజా కార్యక్రమంలో పాల్గొని,వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజా రెడ్డి,వెంకటేష్నాయుడు,బీచుపల్లి,జాంపల్లి భరత్ సింహారెడ్డి,రాజు నాయుడు, రాయపురం వీరేష్,కృష్ణ రెడ్డి, కామేష్ మరియు తదితరులు పాల్గొన్నారు



## నూతన మంత్రివర్యులుగా భాద్యతలు స్వీకరిస్తున్న వాకిటి శ్రీహరికి...

౧-శుభాకాంక్షలు తెలిపిన
జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 8 (ప్రజా గొంతుక):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో ఉమ్మడి పాలమూరు ముద్దుబిడ్డ మక్తల్ ఎమ్మెల్యే నూతన మంత్రివర్యు లుగా భాద్యతలు స్వీకరిస్తున్న వాకిటి శ్రీహరి అన్నకి జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ సరితమ్మ హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు

# ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింట సౌభాగ్యం

### పేదవాడి కల సాకారం కావాలంటే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సాధ్యం.

ఇందిరమ్మ ఇండ్లుకు ముగ్గు వేసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి.



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే టీ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఇందిరమ్మ ఇండ్లు కులకచర్ల అంగడి బజార్ లో మంగలి సుజాత,లింగంగారి పద్మ ఇందిరమ్మ ఇండ్లుకు ముగ్గు వేసిన కాంగ్రెస్ పార్టీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలసని భీంరెడ్డి ప్రారంభించినారు.అదేవిధంగా జిల్లా నాయకులు ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ కదుమూరి బాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చెల్లిమిళ్ల ఆనందం,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్,మంగళి బిచ్చయ్య, గోపాల్,గోపాల్,శివప్రసాద్,కేశవులు, అక్బర్,చోటు,తదితరులు పాల్గొనడం జరిగింది.

## ముదిరాజ్ ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరి అన్న కి

### మా హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు,



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ప్రజా గొంతుక జూన్ తెలిపిన గద్వాల ముదిరాజ్ సంఘం జాయింట్ సెక్రెటరీ మరియు గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడుఇది మీ నిబద్ధతకు, కృషికి లభించిన గొప్ప గుర్తింపు ఈ నూతన బాధ్యతను మీరు సమర్థవంతంగా నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మరింతగా తోడ్పడతారని ఆశిస్తున్నాను. ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి, వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి ఇది మీకు ఒక అద్భుతమైన అవకాశం. మీరు చేపట్టే ప్రతి ప్రయత్నంలోనూ విజయం వరించాలని, ప్రజాసేవలో మీరు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటు, భవిష్యత్తులో మీరు మరిన్ని పదవులు చేపట్టాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను.కొత్తపల్లి ఆంజనేయులు (అంజి)తెలుగు ముదిరాజ్ సంఘం జాయింట్ సెక్రెటరీ, మరియు గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు శుభాకాంక్షలు తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## కొత్త మంత్రులకు ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ శుభాకాంక్షలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురు మంత్రులు వివేక్ వెంకట స్వామి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి లకు అచ్చంపేట ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కాబోతున్న రామచంద్ర నాయక్‌కు కూడా ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం అమలు చేస్తుందని అందుకే కులగణన చేసి బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కొత్త మంత్రులకు అభినందనలు తెలిపారు.

## పలు వివాహా వేడుకలకు హాజరైన...






జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 8( ప్రజా గొంతుక):గద్వాల నియోజకవర్గం పరిధిలోని వివిధగ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై,నూతన వధూవరులను అక్షింతలు వేసి,ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వీరి వెంట,మోనేష్,నూర్ పాషా,డి.శేఖర్నాయుడు,వెంకటేశ్వర రెడ్డి,వెంకటేష్నాయుడు,గంజిపేట రాజు, రాయపురం వీరేష్,రాజు నాయుడు,శ్రీరాములు,గోవర్ధన్,వెంకటేష్,కామేష్ మరియుతదితరులు ఉన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న పబ్బ మహేష్ గుప్తా.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 8:మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర సందర్భంగా శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆదివారం రోజన దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం ఆలయ కమిటీ సభ్యులు పబ్బ మహేష్ గుప్తాను సత్కరించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింత స్వామి పిల్లుట్ల ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్ పిల్లుట్ల తెరాస ప్రెసిడెంట్ బుర్ర ఆంజనేయులు గౌడ్,బుర్ర పెద్ద పోచగౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్,బుర్ర తిరుపతి గౌడ్,బుర్ర శ్రీనివాస్, మంగలి శ్రీనివాస్, బాసంపల్లి శ్రీధర్ గౌడ్,రాఘవేందర్ గౌడ్, కర్రె అంజాగౌడ్,దప్పు నర్సింలు,దాసరి లింగం,గుర్రాల మల్లేష్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



రూ.7కు చేరిన గుడ్డు ధర

## పెరుగుతున్న కోడిగుడ్ల ధరలు.

### రిటైల్ మార్కెట్లో రూ.7 పలుకుతున్న ధర.

### సామాన్యులకు భారమవుతున్న గుడ్డు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 8 :కోడి గుడ్డు ధర రూ.7 కు చేరింది. బహిరంగ మార్కెట్ లో కోడిగుడ్ల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. నిన్న మొన్నటిదాకా చికెన్ ధరలు అమాంతం పెరిగి కొద్దిగా తగ్గుతున్న క్రమంలో గుడ్డు ధరలు పెరిగిపోవడంతో ఆందోళన వ్యక్తం అవుతుంది. పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే పౌష్టికాహారం గుడ్డు. గుడ్డు ధర పెరుగుదలకు దాన ధరలు పెరగడం ఒక కారణం అయితే ఇతర రాష్ట్రాలకు అగుమతి చేయడం ఒక కారణంగా కనిపిస్తుంది. దీంతో కోడిగుడ్ల ధర ఆకాశానికి ఎగబాకుతున్నది. గుడ్ల వినియోగం పెరగడం, ఉత్పత్తి తగ్గడం, ధరలు భారం కావడంతో సామాన్యులు గుడ్డు కూరకు దూరమవుతున్నారు. కరోనా సమయంలో కోడి గుడ్ల వినియోగం బాగా పెరిగింది. ఇప్పుడు దేశంలో కరోనా కేసులు పెరుగుతుండడంతో గుడ్లు తినే వారి సంఖ్య అధికమయ్యింది. కోళ్ల దాన గతంలో కిలో రూ. 15 రూపాయలు నుంచి రూ. 17 వరకు ఉండేది. ప్రస్తుతం రూ. 28 కి చేరింది. గుడ్డుకు రూ.5 25 ధర పలికితే తమకు గిట్టుబాటు అయ్యేదని ప్రస్తుతం దాణ ధర పెరగడం డిమాండ్ కు ధరకు గుడ్ల ఉత్పత్తి లేకపోవడంతో గిట్టుబాటు కావడం లేదని పౌల్ట్రీ నిర్వాహకులు చెబుతున్నారు.ఏడు కు చేరిన గుడ్డు ధర: గత సంవత్సరం నుంచి కోడిగుడ్ల ధర పెరుగుతూ ఉంది. ప్రస్తుతం అది ఏడుకు చేరింది. పౌల్ట్రీ ధర రూ. 5. 92 ఉండగా హెూల్సేల్ ధర రూ. 6:30 కి చేరింది.



## శ్రీ వెంకటేశ్వర బాయ్స్ హాస్టల్లో ను ప్రారంభించిన ఎమ్మెల్యే...

బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 8 (ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా కేంద్రంలోని లింగం బాయ్ కాలనీ నందు మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు స్వగృహం నందు శ్రీ వెంకటేశ్వర బాయ్స్ హాస్టల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.శ్రీ వెంకటేశ్వర బాయ్స్ హాస్టల్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.హాస్టల్ లో రూమ్స్ ను సౌకర్యాలను పరిశీ లించిన ఎమ్మెల్యే హాస్టల్ ఓనర్ నరహరి శ్రీనివాసులు ఎమ్మెల్యేకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, జిల్లా సీనియర్ నేత జి. వేణుగోపాల, శేషం పల్లి నర్సింహులు, మాజీ కౌన్సిలర్స్ నాగిరెడ్డి, రిజ్వాన్, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు ఆలూరు రామయ్య శెట్టి, గోవిందుధర్మనాయుడురామాంజనేయులు, గాంధీ వీరేష్, పరశురాముడు, ప్రవీణ్, మోహన్ యాదవ్,మౌలాలి ప్రదీప్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## యువ నాయకుడు ధరూర్ రవి జన్మదిన శుభాకాంక్షలు...

కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సాట్టికోళ్ల రంజిత్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 8 (ప్రజా గొంతుక):



గద్వాల పట్టణ కేంద్రంలోని అనంత మొబైల్స్ నందు జోగులాంబ గద్వాలజిల్లాఉద్యమకారుడు,కాంగ్రెస్ పార్టీ గద్వాల్ నియోజకవర్గ సోషల్మీడియాకోఆర్డినేటర్,యువజన కాంగ్రెస్ గద్వాల తాలూకా జనరల్ సెక్రెటరీ ధరూర్ రవి జన్మదినం సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువతో సన్మానించి,స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు లి సాట్టికోళ్ల రంజిత్.ఈ కార్యక్రమంలో చిరు,వెంకటేష్,గోనెగండ్ల జగదీష్,నరసింహ యాదవ్, మన్ దొడ్డిమధు,రాజుయాదవ్,నాగేంద్రబాబు, వెంకటేష్,వంశీ,కబీర్ దాస్ శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 08:





మెదక్ జిల్లా.శివంపేట మండలం,సికిందలాపూర్ గ్రామ శివారులోని గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలువందుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో స్వాతి నక్షత్ర పూజలు, సుదర్శన హెూమం నిర్వహించారు. లక్ష్మీ నరసింహ స్వామి జన్మ నక్షత్రం పురస్కరించుకొని ఆలయ సన్నిధిలో సుదర్శన హెూమం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. వేసవి సెలవుల్లో చివరి ఆదివారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయ పూజారి ధనుంజయ శర్మ, ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి శశిధర్, జూనియర్ సహాయకులు నరసింహారెడ్డి, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.





### బస్తి బాట కార్యక్రమంలో భాగంగా అన్నపూర్ణ కాలనీ

## పర్యటించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్

కాలనీలా సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం ఉప్పల్ నియోజకవర్గం
ప్రజా గొంతుక ప్రతినిధి 8 జూన్ 2025

ఉప్పల్ నియోజకవర్గం లోని ఈరోజు “బస్తీ బాట” కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ కాలనీల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. అనంతరం ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి శ్రీ మంద ముల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో జరుగుతున్న అబివృద్ధి పనులను పరిశీలించి,అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ కాలనీలో ప్రధానంగా ఉన్న మరిన్ని సమస్యల గురించి ఆరా తీసి ప్రతి సమస్యకు త్వరలోనే పరిష్కారానికై ఇలాగే కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి %ు%.శ్రీకాంత్ రెడ్డి ,అన్నపూర్ణ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు భానుచందర్ రెడ్డి ,చౌదరి ,మన్నన్ ,రషీద్ ,విలయత్ ఖాన్ ,హసన్ గారు,శ్రీశైలం గారు,శ్రీనివాస్ ,సత్యనారాయణ , సంజయ్ ,రాము గ,%=%.వెంకన్న ,%దీ%.శ్రీనివాస్ ,%ఎ%.పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిటీ...

–సభ్యులతో కలిసి పర్యటించ నున్నారని,
–జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 8 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లాలోని పదవ తారీఖున రాష్ట్ర పర్యటన లో భాగంగా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 11:00 గంటలకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితుల సమస్యల పరిష్కారంతో పాటు భూ సమస్య లు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు తీరుపై చర్చించేందుకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల సంఘాల నాయకులు తప్పనిసరిగా హాజరై తమ సమస్యల పట్లకమిషన్కువినతిపత్రాలనుసమర్పించుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## చిలకనగర్ బిఆర్ఎస్ సీనియర్ లీడర్ సత్యవతిని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యేబండారులక్ష్మారెడ్డి

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి

8 జూన్ 2025 ఉప్పల్ నియోజకవర్గం లోని చిలకానగర్ చెందిన బి ఆర్ఎస్ సీనియర్ నాయకురాలు సత్యవతి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న టిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు సత్యవతిని కలిసి ఆమె ఆరోగ్యం యోగక్షేమాలు తెలుసుకొని ధైర్యం చెప్పి ఆమె తొందరగా కోలుకోవాలని మునుపటి లాగానే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో %దీ=ూ% పార్టీ నాయకులు మాసశేఖర్, జల్లి మోహన్, పల్లె నర్సింగరావు , ఈ రెల్లి రవీందర్ రెడ్డి గూడెల్లి మధుసూదన్ రెడ్డి, బాబా, నబి టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 09 జూన్ 2025

# ఇంటిపై విరిగిపడ్డ చెట్టు. తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూన్ 8 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలోని రామగిరి వినోద ఇంటిపై చెట్టు విరిగిపడింది ప్రమాదవశాత్తు ఆ మహిళ ఇంట్లో లేకపోవడంతో తృటిలో ప్రమాదం తప్పింది ఇంట్లో ఉన్న సామాగ్రి మొత్తం పాడైపోవడంతో ఆర్థిక నష్టం జరిగిందిని ప్రభుత్వం అధికారులను ఆదుకోవాలని వినోద వేడుకుంటుంది సందర్భంగా సిపిఐఎం ,సిపిఐయు నాయకులు వినోద ఇంటిని సందర్శించి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చిలకల కొమురయ్య, పెంట తిరుపతి పాల్గొన్నారు.

# వ్యాపారం నిర్వహించే వారు విధిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి

మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్
ప్రజా గొంతుక న్యూస్,( జూన్ 8)సూర్యాపేట:




పట్టణంలో వ్యాపారాలు నిర్వహించే వారు విధిగా తమ షాపులకు మున్సిపాల్టీ నుంచి ట్రేడ్ లైసెన్స్ లు తీసుకోవాలని మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ సూచించారు. మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ ఆదేశాను సారం పట్టణంలోని 7 వ వార్డ్ నందు 100 రోజుల ప్రణాళికలో భాగంగా సమావేశం నిర్వహించారు,తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని, మురికి కాలువలలో రోడ్ల పై చెత్త వేయవొద్దని అవగాహన ర్యాలీ నిర్వహించారు,వీధి కుక్కల పట్ల జాగ్రత్త వహించి చిన్న పిల్లలను కుక్కల వొద్దకు వెళ్లకుండా చూడాలి అన్నారు, పెంపుడు కుక్కలకు టీకా లు వేయించి మెడకు బెల్ట్ ఏర్పాటు చేయాలని చెప్పారు.అనంతరం వార్డ్ కు నీటిని సరఫరా చేయు పైపు నుండి నీటిని తీసుకొని క్లోరినేషన్ టెస్టింగ్ చేశారు, నిరుపేద మహిళలను గుర్తించి వారిని స్వయంసహాయక సంఘముగా ఏర్పాటు చేసుకొనుటకు ప్రతిపాదనలు తీసుకున్నారు,చిరు వ్యాపారులను గుర్తించి వారిని స్ట్రీట్ వెండర్ గ్రూప్ గా తయారు చేసుకొన వలసిందిగా ప్రోత్సహాయించి దీని వల్ల జరిగే లాభాలను ,ఉపయోగాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, సయ్యద్ సమ్మి, టీఎంసీ శ్వేత,గుండు నాగరాజు, జవాన్ శ్రవణ్ మెప్మా సిబ్బంది,పారిశుద్ధ్య ,నీటి సరఫరా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉండ్రు గొండ లక్ష్మి నర్సింహ్మా స్వామి కళ్యాణము

ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 8)సూర్యాపేట:

చివ్వెంల మండలం ఉండ్రు గొండ నందు గల శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి స్వాతి నక్షత్ర యుక్త కళ్యాణం శ్రీమాన్ ఆరుట్ల రవికుమార్ ఆచార్యులు, ఆలయ పూజారి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించారు.

# మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం వివేక్ వెంకట స్వామికి అభినందనలు తెలియజేసిన ..చెప్పల శ్రీకాంత్

మేడిపల్లి మండలం 8 జూన్ 2025 న్యూస్ టుడే హైదరాబాద్ ,



సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న గడ్డం వెంకట్ స్వామి కుమారుడైన గడ్డం వివేక్ వెంకటస్వామికి రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వడం పట్ల బోడుప్పల్ మాల సంఘం సీనియర్ నాయకులు చెప్పల శ్రీకాంత్ వివేక్ వెంకటస్వామి ని కలిసి అభినందనలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించడం జరిగినది. రానున్న రోజుల్లో వివేక్ వెంకటస్వామి మాలల ఉన్నత కోసం మరింతగా పోట్లాడాలని ఉన్నంత పదవులు అలంకరించి రావాలని కోరుతూ చెప్పల శ్రీకాంత్ ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ తో పాటు మంచినీళ్ల శ్రీనివాస్ పాల్గొనడం జరిగినది

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూన్ 8 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి 1997-98లో చదివిన విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా వారికి చదువు నేర్పిన గురువులను పిలుచుకొని సన్మానించి జ్ఞాపకలను అందజేశారు సుమారు 27 సంవత్సరాల తర్వాత అందరూ ఒకే వేదికపై కలుసుకొని తమ చిన్ననాటి గత స్మృతులను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ సరదాగా గడిపారు.

# వీర సైనికుడిని ఘనంగా సన్మానించిన శ్రీరాములు అందెల

సైనికుల త్యాగాలను గౌరవించడం మనందరి బాధ్యత – శ్రీరాములు అందెల
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సి ఎన్ రెడ్డి కాలనీ వాస్తవ్యులు, వీర సైనికుడు వెంకట స్వామి ఇటీవల మన త్రివిధ దళాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ సమయంలో దేశ సరిహద్దుల్లో సేవలు అందించి తిరిగి ఇంటికి చేరుకున్న సందర్భంలో ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు వెంకటస్వామి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో మరియు పూలమాలతో ఘనంగా సత్కరించి గౌరవించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ మన దేశానికి అత్యంత అవసరమైన సమయాల్లో సైనికుల యొక్క త్యాగం, ధైర్యం మరియు శౌర్యాన్ని గుర్తించడమే కాదు, వారు చేసిన సేవలను ప్రజలందరికీ గుర్తు చేస్తూ గౌరవించడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుడు శివారెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రావుల మల్లేష్, వరికుప్పల వెంకటేష్, మోతిలాల్ నాయక్, క్యారగారి అరవింద్, శ్రీను నాయక్, రమేష్ నాయక్, కాలనీవాసులు చెట్టి చైతన్య, మూడవత్ వినయ్, ధారా సంతోష్, ఎం రామలింగం, శ్రీనివాస్, శివారెడ్డి, జగదీశ్ రెడ్డి, సిద్ధాంత్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేసిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 8:

మెదక్ జిల్లా. శివంపేట మండలం,దొంతి గ్రామానికి చెందిన వంజరి సాయమ్మ 80 సంవత్సరాల వృద్ధురాలు కి కిడ్నీలో రాళ్లు ఆపరేషన్ జరిగినందున ప్రముఖ సంఘ సేవకులు, శివంపేట మండల తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త 5,000 వేల రూపాయలు పంపించారు వారికి ఇవ్వడం జరిగింది. దొంతి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా,మాజీ గ్రామ మాజీ ఉపసర్పంచి కోదాస్ సత్యనారాయణ, పోతుకని హరి, పోతుకని నరేష్, బొడ్డు సుధాకర్ ,చాకలి దశరథ ,బ్యాగరి సత్యనారాయణ ,కోదాస్ రాజు, పార్టీ ట్రెజరర్ గంగం నరేందర్.ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఘనంగా మృగశిర కార్తె శుభాకాంక్షలు తెలిపిన

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా నాయకులు సాజిద్ ఖాన్
ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 8)సూర్యాపేట:



జిల్లా కేంద్రంలో మృగశిర కార్తె సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకులు సాజిద్ ఖాన్ జిల్లా ప్రజలందరికి మృగశిర కార్తె శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు.ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని పాడి పంటలతో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన గడ్డం వివేక్ వెంకటస్వామికి శుభాకాంక్షలు తెలియజేసిన చిలకనగర్ మాల సంఘం సభ్యుల బృందం

ఉప్పల్ నియోజకవర్గం ప్రజాగొంతుక ప్రతినిధి 8 జూన్ 2025

న్యూస్ టుడే ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుక నగర్ డివిజన్ చెందిన మాల సంఘం సభ్యుల బృందం కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు వివేక్ వెంకటస్వామికి రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ వారు ముందు ముందు మరింత ఉన్నత పదంలో అలంకరించాలని కోరుతూ వారిని కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో చిలకనగర్ మాల సంఘం సీనియర్ సభ్యులు కొంద్ర రాములు పడిగం రాంనర్సయ్య, దేవుళ్ళ పురుషోత్తం,కొంగర రామచంద్రం ,నక్క సుందర్ వజ్జల ఆంజనేయులు, అనుముల వీరు, మాస శేఖర్, మంచినీళ్ళ శ్రీనివాస్ ,కొంద్ర జానీ,మాస దామోదర్ ,అనిల్ కుమార్ ,జోరుక సుదర్శన్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు



# కొండెక్కిన చేపల ధరలు

వినియోగదారులతో కిటకిటి లాడుతున్న చేపల మార్కెట్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 8:


మెదక్ జిల్లా. శివంపేట మండల వ్యాప్తంగా మృగశిర కార్తీ సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రధాన క్రీడలలో చేపల విక్రయాలు జోరందుకున్నాయి . చేపల మార్కెట్లలో బంగారు తీగ, బొచ్చ,కొరమీను, అందుబాటులో ఉన్నాయి. గత సంవత్సరముతో పోలిస్తే చాపలకు అధిక ధరలు అమ్ముతున్నారని వినియోగదారులు అంటున్నారు. కిలో కొరమీను 600, బొచ్చ 200, బంగారు తీగ 200 ఉండడం గమనార్ధం. తెలంగాణ వ్యాప్తంగా చేపల పండుగ జరుపుకోవడం ప్రత్యేకమైన విశిష్టత కలదు. మృగశిర కార్తి రోజున చేపలు తినడం తెలంగాణ ప్రజల సంప్రదాయమని చెప్పుకోవచ్చు. చేపలు కొనడానికి బారులు తీరిన ప్రజానికం.



# నూతన గృహప్రవేశానికి హాజరైన పలు ప్రముఖులు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 8:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి చెందిన తూప్రాన్ విజయ (కీర్తిశేషులు తూప్రాన్ ఆంజనేయులు గౌడ్) గారు ఐడిపిఎల్ లో నూతన గృహప్రవేశానికి హాజరైన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి,ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్,శివంపేట మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వివేక్ ,అడ్లూరి నియామకంపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



పెద్దపల్లి జిల్లాలో అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ప్రజా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నియమించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ సీట్లు పంపిణీ చేసిన పెద్దపెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి మూడు మంత్రి పదవులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు ,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ , పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు నాయకత్వంలో ఓదెల మల్లన్న ఆశీస్సులతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు ఉద్యమ నేత చెన్నూరు, శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి , ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు,మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి సీట్ల పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లం సతీష్, హరీష్,శ్రీధర్,సురేష్, లక్మయ్యా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ముదిరాజ్ కు శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ఉమ్మడి పాలమూరు జిల్లా మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ నూతన మంత్రివర్యులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన మునుగోడు నియోజకవర్గ ముదిరాజ్ నాయకులు గట్టు.సుధాకర్ ముదిరాజ్. సుధాకర్ ముదిరాజ్ మాట్లాడుతూ వాకిటి శ్రీహరి ముదిరాజ్ నిబద్ధతకు, కృషికి లభించిన గొప్ప గుర్తింపని ఈ నూతన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి,ముధిరాజ్ ల అభ్యున్నతికి మరింతగా తోడ్పడతారని ఆశిస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన విదంగా ముదిరాజ్ లను బిసి- డి నుండి బిసి-ఎ లోకి మార్చి ముదిరాజ్ లకు న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం . హామీ ఇవ్వడం జరిగింది.కాబట్టి ప్రభుత్వంతో మాట్లాడి ముదిరాజ్ లకు న్యాయం జరిగేటట్లు చూడాలని కోరారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి,వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి ఇది మీకు ఒక అద్భుతమైన అవకాశం.మీరు చేపట్టే ప్రతి ప్రయత్నంలోనూ విజయం వరించాలని,ప్రజాసేవలో మీరు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటు, భవిష్యత్తులో మీరు మరిన్ని పదవులు చేపట్టాలని కోరారు.మునుగోడు నియోజకవర్గం ముదిరాజ్ ల అందరి తరపున నూతన మంత్రి గా బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరి ముదిరాజ్ కు మరొకసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు మంత్రిపదవి లభించిన సందర్భంగా

శంషాబాద్ ముదిరాజ్ సంఘం తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు
– బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ శంషాబాద్, జూన్ 8:



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన గౌరవనీయులు వాకిటి శ్రీహరి ముదిరాజ్, నూతనంగా మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం తరపున సంఘ అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్,హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "బీసీ వర్గాలకు, ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి ఎంతో గర్వకారణమైన ఘట్టం ఇది. వాకిటి శ్రీహరి,చిన్నతనం నుండే ప్రజల మధ్య జీవిస్తూ, సామాజిక సేవతో ఎదిగిన నేత. సామాజిక న్యాయం కోసం పోరాడిన వ్యక్తి మంత్రిగా బాధ్యతలు చేపట్టడం ద్వారా రాష్ట్రంలో ముదిరాజ్ వర్గానికి గొప్ప గుర్తింపు లభించినట్టే" అని చెప్పారు.శ్రీహరి ముదిరాజ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం ద్వారా రాష్ట్రంలోని అన్ని బీసీ వర్గాలకు న్యాయం జరిగే దిశగా చర్యలు తీసుకుంటారని, ముఖ్యంగా పేదల అభ్యున్నతికి, విద్యా, ఉపాధి రంగాలలో అనేక శ్రేయస్కరమైన కార్యక్రమాలు చేపడతారని మనోజ్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఇంకా మాట్లాడుతూ "ముదిరాజ్ వర్గ ప్రజల తరఫున, శంషాబాద్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం తరఫున మేము ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. ఆయన నాయకత్వంలో మా వర్గానికి వెలుగు తెచ్చే పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలవ్వాలని ఆకాంక్షిస్తున్నాము," అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు, స్థానిక ముదిరాజ్ పెద్దలు, యువ నాయకులు, మహిళా ప్రతినిధులు హర్షాతిరేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. వాకిటి శ్రీహరి ముదిరాజ్ గారి నాయకత్వం వల్ల బీసీల స్వాభిమానాన్ని మరింత బలపరచే అవకాశం ఏర్పడిందని వారు పేర్కొన్నారు.



# శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో ఈరోజు శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ యొక్క మహోత్సవానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై మల్లన్న స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి శ్రీరాములు ని ఘనంగా స్వాగతించి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలు మన సమాజానికి పునాది లాంటివి అని, ఇలాంటి పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం, మరియు మన ప్రాంత ప్రజలందరిపై మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి గారు, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, యాతం పవన్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ కార్పొరేషన్ ఓబిసి మోర్చా అధ్యక్షులు పెరమోని నరేష్ యాదవ్, కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, పెద్ద గొల్ల శంకరయ్య యాదవ్, ఎలగపల్లి యాదగిరి యాదవ్, బండారి గోపాల్ యాదవ్, యాతం మహేందర్ యాదవ్, కడారి మహేందర్ యాదవ్, చిలుకూరు చంద్రయ్య యాదవ్, శంకర్ యాదవ్, మల్లేష్ యాదవ్, పెరమోని నరేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, శ్రీశైలం యాదవ్, గురూజని గణేష్ గౌడ్, అశోక్ ముదిరాజ్, నరేందర్ యాదవ్, సాయిరాం, సందీప్, యాదగిరి, శ్రీహరి మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై పైవంతెనల నిర్మాణానికి కృషిచేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు

100 కోట్ల వ్యయంతో పైవంతెనల మంజూరు %-% రహదారి ప్రమాదాల నివారణకు మేలుచేసే చర్య
కేశంపేట, కొత్తూర్, ఫరూక్‌నగర్ మండల ప్రజలకు అమూల్యమైన మౌలిక సదుపాయం
తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి తరఫున ప్రజల కృతజ్ఞతలు




ప్రజా గొంతుక /షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన ప్రజల,మెరుగైన,రవాణా,సదుపాయాలను దృష్టిలో ఉంచుకొని, షాద్ నగర్ బైపాస్ ప్రాంతంలోని కొత్తూరు నుండి బూర్గుల వరకు జాతీయ రహదారిపై భారీ ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలో, 100 కోట్ల రూపాయల వ్యయంతో పైవంతెనల నిర్మాణానికి శ్రమించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు కేశంపేట మాజీ జడ్పిటిసి సభ్యురాలు శ్రీమతి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి.ఈ పైవంతెనల నిర్మాణం వల్ల రహదారిపై జరిగే ప్రమాదాలు తగ్గుతాయని, ప్రాణనష్టాలు నివారించబడతాయని ఆమె పేర్కొన్నారు. అలాగే, కేశంపేట, కొత్తూర్, ఫరూక్‌నగర్ మండలాలకు చెందిన వేలాది మంది ప్రయాణికులు, రైతులు, వాణిజ్య కార్యకలాపాలలో పాల్గొనే వ్యాపారులకు ఇది పెద్ద ఊరటగా మారుతుందని తెలిపారు.ఇది మన ప్రాంత అభివృద్ధికి చక్కటి ఉదాహరణ. ప్రజల తరఫున ఎమ్మెల్యే హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తవ్వాలని ఆకాంక్షిస్తున్నాను," అని తాంద్ర విశాల స్పష్టం చేశారు.ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మరింత ప్రోత్సాహం పొందాలని, ప్రతి మండలానికి ఈ తరహా మౌలిక సదుపాయాలు కల్పించాలనే అభీష్టం తనదని ఆమె అన్నారు. ప్రజల సంక్షేమానికి అంకితమైన నాయకత్వం షాద్ నగర్ ప్రజలకు వరమని అభిప్రాయపడ్డారు.

# ఎల్లికట్టలో బట్టర్ ఫ్లై టీటైంప్రారంభం

ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
ఫరూఖ్‌నగర్, జూన్ 8(ప్రజా గొంతుక:ఆర్ ఆర్ గౌడ్)







షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎల్లికట్ట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బట్టర్ ఫ్లై టీటైం ఆహార, పానీయ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యులు నాగర్‌కుంట నవీన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ %- %"యువత తమ స్వశక్తిపై ఆధారపడి ఎదుగుదల వైపు అడుగులు వేయడం అభినందనీయం. యువకులు ఉద్యోగాల కోసం ఎదురు చూసే బదులు, తామే ఉపాధి సృష్టించగలగడం అభివృద్ధికి నిదర్శనం. ఇలాంటి ప్రయత్నాల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చు" అని అన్నారు. యువ పారిశ్రామికవేత్తలైన మొగిలిగిద్ద కన్నా మరియు ప్రశాంత్ స్వప్రయత్నంతో ఈ టీటైం కేంద్రాన్ని ప్రారంభించడం స్ఫూర్తిదాయకమని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సాయి యాదవ్, యాదయ్య, ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు మాహాదేవపూర్ రవీందర్ రెడ్డి, రామస్వామి, పరమేశ్వర్ రెడ్డి, నరేష్, బద్దుల సురేష్, శివ చారి, గుట్ట రాజు, అన్వారి రాజు, సుధీర్, మధు తదితరులు పాల్గొన్నారు.స్థానికంగా యువతకు ఉపాధి కల్పించే దిశగా ఏర్పాటైన ఈ కేంద్రం భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ అవకాశాలకు దోహదపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామస్థుల నుంచి కార్యక్రమానికి విశేష స్పందన లభించినది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 09 జూన్ 2025

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికీ
# ఇల్లు పార్టీలకతీతంగా పంపిణీ

బీఆర్ఎస్ హయాంలో కేవలం కార్యకర్తలకే దళిత బంధు %-% ప్రజలకు దూరమైన నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అంకితంగా పనిచేస్తోంది
ఎర్రోళ్ల జగన్: సీఎం రేవంత్ ఆదేశాలతో షాద్‌నగర్‌లో అందరికీ ఇళ్లు



ప్రజా గొంతుక /షాద్‌నగర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ %-% "ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలు, మతాలు, కులాలకు సంబంధం లేకుండా ప్రతి పేదవాడికి గృహ నిర్మాణం జరుగుతుంది. పక్కా ఇల్లు కలగాలన్న ప్రతి పేదవాడి కలను నిజం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం" అని చెప్పారు.అయితే గతంలో పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాత్రం న్యాయం జరగలేదని విమర్శించారు. "దళిత బంధు పేరుతో కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకే ప్యాకేజీలు ఇచ్చారు. కొన్ని ఊర్లకు ఒకటి రెండు ప్యాకేజీలే వచ్చాయి. ఎక్కడా సమానంగా అందజేయలేదు. పైగా దళితుల మధ్య చిచ్చు పెట్టే విధంగా పద్ధతిలేకుండా పంపిణీ చేశారు. అర్హతలున్న పేదవారికి కాకుండా ఆర్థికంగా బలమైనవారికి బంధు ప్యాకేజీలు ఇచ్చారు," అని జగన్ పేర్కొన్నారు.అదే విధంగా, సీఎం రిలీఫ్ ఫండ్ కూడా బీఆర్ఎస్ కార్యకర్తలకే పరిమితమైపోయిందని, ప్రజలకు అన్యాయం జరిగిందని విమర్శించారు.కానీ ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క పేదవాడికి ఇంటి కల నెరవేర్చే విధంగా పథకాలు అమలు చేస్తున్నారని ఎర్రోళ్ల జగన్ తెలిపారు."కాంగ్రెస్ అంటే కేవలం రాజకీయ పార్టీ కాదు, అది సామాజిక న్యాయం కోసం పోరాటం చేసే ఉద్యమం," అని స్పష్టం చేసారు.



# వివాహానికి పుస్తె మట్టెలు అందజేసిన పబ్బ మహేష్ గుప్తా

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 8 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం,అల్లిపూర్ గ్రామానికి చెందిన పాంబండ మంజుల ముత్యాలు కూతురు పవిత్ర, వివాహనికి ప్రముఖ సంఘ సేవకులు మండల తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి పుస్తె మెట్టెలు ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ల రఘుగౌడ్,రామకృష్ణ గౌడ్ పాంబండ శ్రీనివాస్,సత్తయ్య, ప్రవీణ్, నర్సింలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పోచమ్మ తల్లి ఆశీస్సులు పల్లెలపై ఉండాలి: కేఎల్ఆర్

లేమూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికీ ఘన స్వాగతం
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గంపై చల్లని చూపు ఉండాలి.ఆరోగ్య తెలంగాణ, అవినీతి అంతం, యువతకు ఉద్యోగ, ఉపాధి మార్గాలు వచ్చేలా చల్లని దీవెనలు మహేశ్వరం నియోజకవర్గంపై ఉండాలని శ్రీపోచమ్మ తల్లిని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి వేడుకున్నారు. కందుకూరు మండలం లేమూరు గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహా పునఃప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... గ్రామస్తులంతా కలిసి గుడి నిర్మాణంతోపాటు మ్మవారి విగ్రహం ప్రతిష్టించటం సంతోషమన్నారు.ప్రతీ బిడ్డపై శక్తిరూపిణి ఆశీస్సులు ఉండి యువతకు ఉద్యోగ, ఉపాధి దొరికేలా చూడాలని కిచ్చెన్న వేడుకున్నారు.కల్యాణం, బోనాలను గ్రామస్తులంతా కలిసి ఓ పండుగలా జరుపుకోవటం పల్లె ఐక్యతకు నిదర్శనమన్నారు లక్ష్మారెడ్డి.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి గారిపై పోచమ్మ తల్లి దయ ఉండి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కేఎల్ఆర్ కోరుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని ఘనంగా సన్మానించారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామికి
# శుభాకాంక్షలు తెలిపిన

అంజలి టి యు.జేఏసీ హైదరాబాద్ జూన్ 8 ప్రజా గొంతుక డెస్క్



రాష్ట్ర నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తెలంగాణ ఉద్యమకారుడు వివేక్ వెంకటస్వామి ని కలసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకురాలు సూదగాని అంజలి ఆదివారం మంత్రి వివేక్ వెంకటస్వామి కలిసి శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అంజలి మాట్లాడుతూ వివేక్ వెంకటస్వామి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంట్ సభ్యుడిగా విరోచితమైన పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముందు వరుసలో ఉన్నాడని ఆమె కొనియాడారు.



# జాణంపేటలో భవానిమాత ఆలయ విగ్రహ పునః ప్రతిష్ఠ మహోత్సవం

అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థన
శాసనమండలి సభ్యుడు నవీన్ రెడ్డి షాద్‌నగర్, జూన్ 8(ప్రజా గొంతుక)

పట్టణంలోని 14వ వార్డు జాణంపేటలో భవానిమాత ఆలయ విగ్రహ పునః ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో జరగింది. వేదఘోషల మధ్య, పూజా కార్యక్రమాలతో ఆలయానికి దైవిక తేజస్సు చేకూరింది.ఈ శుభకార్యానికి హాజరైన శాసనమండలి సభ్యుడు నవీన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ %-%"సమాజంలో స్నేహభావం, శాంతి, ఐక్యత పెరగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించాను. దేవాలయాలు ఆధ్యాత్మికతకు మూలాధారం. ఇలాంటి మహోత్సవాల ద్వారా మన పూర్వీకుల సాంప్రదాయాలు పునర్జీవింప పొందుతున్నాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని స్థానికంగా మాజీ కౌన్సిలర్ బచ్చలి నర్సింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం విజయవంతంగా జరుగుటకు స్థానిక ప్రజలు విశేషంగా సహకరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్, సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవారికి పూజలు సమర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు:కానుగ అనంతయ్య, చిన్న యాదగిరి, యుగేందర్, దినేష్ సాగర్, మంగ శ్రీశైలం, పిట్టల మల్లేష్, శివ, మధు, శివ చారి, సుధీర్, గుట్ట రాజు, పిఎన్ గౌడ్, అన్వారీ రాజు తదితరులు.ప్రజల ఉత్సాహం, భక్తుల నిబద్ధత, స్థానిక యువత సహకారంతో ఈ దైవ కార్యక్రమం ఘనవిజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల
# ఆత్మీయ సమ్మేళనం

ప్రజాగొంతుక న్యూస్ రాయికల్






రాయికల్ పట్టణంలో గల వివేకవర్ధిని హై స్కూల్ లో 2003 2004 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు 21 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ముందుగా కరోనా విపత్కర కాలంలో తమ తోటి విద్యార్థి జవ్వాజి నరసయ్య కరోనాతో చనిపోగా, అతనిని గుర్తు చేసుకుని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కరోనా మహమ్మారి భౌతికంగా నరసయ్యను మనకు దూరం చేసిన, అతను ఎల్లప్పుడూ మనతోనే ఉంటాడని అన్నారు.అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించి, మెమొంటో అందజేశారు. అలాగే విద్యార్థులందరూ వాళ్లు చదువుకున్న చిన్న నాటి జ్ఞాపకాలను అందరితో పంచుకొని , ఆహ్లాదంగా, ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కూడా ఆనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. వారు మాట్లాడుతూ వివిధ రంగాల్లో స్థిరపడిన విద్యార్థుల పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాల వలన మానసిక ఆనందం కలగడమే కాకుండా గట్టి స్నేహబంధాలు ఏర్పడతాయనీ, తద్వారా సేవా కార్యక్రమాలు చేయవచ్చున్నారు, ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ కైరం సత్యం గౌడ్, ఉపాధ్యాయులు భూమేశ్వర్, రాజేశం, వెంకటేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబును
# మర్యాదపూర్వకంగాకలిసినఎమ్మెల్యేప్రకాష్‌గౌడ్

రాజేంద్రనగర్ ఎమ్మెల్యేకు సీఎం ఆదరాభిమానాలు
హైదరాబాద్, జూన్ 8 (ప్రజా గొంతుక ప్రతినిధి):



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఆదివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని చంద్రబాబు స్వగృహంలో ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా చంద్రబాబును పూల బొకేతో అభినందించిన ప్రకాష్ గౌడ్‌కు ముఖ్యమంత్రి ఆత్మీయ స్వాగతం పలికారు. రాజకీయ, అభివృద్ధి అంశాలపై సాన్నిహిత్యంగా చర్చించిన ఇద్దరు నాయకులు అనేక విషయాల్లో అనుభవాలు పంచుకున్నారు. రాజకీయ పరంగా కీలక అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను ప్రోత్సహిస్తూ అభినందనలు తెలిపారు. ప్రజలతో సమన్వయం, అభివృద్ధిపై కృషి చేయాలని సూచించారు.ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ముఖ్యమంత్రికి తన ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేసిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 8:

మెదక్ జిల్లా. శివంపేట మండలం,దొంతి గ్రామానికి చెందిన వంజరి సాయమ్మ 80 సంవత్సరాల వృద్ధురాలు కి కిడ్నీలో రాళ్లు ఆపరేషన్ జరిగినందున ప్రముఖ సంఘ సేవకులు, శివంపేట మండల తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త 5,000 వేల రూపాయలు పంపించారు వారికి ఇవ్వడం జరిగింది. దొంతి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా,మాజీ గ్రామ మాజీ ఉపసర్పంచి కోదాస్ సత్యనారాయణ, పోతుకని హరి, పోతుకని నరేష్, బొడ్డు సుధాకర్ ,చాకలి దశరథ ,బ్యాగరి సత్యనారాయణ ,కోదాస్ రాజు, పార్టీ ట్రెజరర్ గంగం నరేందర్.ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# పూర్వ మహిళ కానిస్టేబుల్ ను సన్మానించిన ఎస్సై రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం




ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో మహిళ కానిస్టేబుల్ గా పనిచేసి విద్యాశాఖలో స్కూల్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించిన సూత్రపు లావణ్యను ఆదివారం పోత్కపల్లి ఎస్సై దీకొండ, రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,పోలీస్ ఉద్యోగం లో పని చేస్తూ ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించడం ఎంతో గొప్పతనమని మహిళా పోలీస్ కానిస్టేబుల్ గా స్థానిక స్టేషన్లో విధులు నిర్వహించిన లావణ్య ఎంతో నమ్మకంతో పేరు ప్రతిష్టలు సంపాదిస్తూ అందరి మన్ననలు పొందడం అభినందియమని తెలిపారు,ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందితోపాటు లావణ్య మిత్ర బృందం పాల్గొన్నారు.

# కేటీర్ సేన ఓదెల మండల అధ్యక్షులుగా మద్దెల శ్రీనివాస్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన మద్దెల శ్రీనివాస్ ను కేటీఆర్ సేన ఓదెల మండల అధ్యక్షులుగా నియాకమానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్ కి మరియు రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్ అన్న కి కృతజ్ఞతలు తెలిపారు, అధికార పార్టీ ఇచ్చినటువంటి హామీలపైన ఎప్పటికపుడు నిలధిస్తూనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ తీరును ప్రజల్లో ఎండగడ్తమన్నారు పెద్దపల్లి జిల్లాలోని కేటీర్ సేన ను గ్రామ గ్రామ నా బలంగా విస్తరింపజేస్తామన్నారు, బి ఆర్ఎస్ పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును విజయవంతం చేస్తూ నిరంతరం ప్రజాసమస్యలపైన పోరాటం చేస్తూనే మరొక సారి కెసిఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రి చేసుకునే దిశగా కేటీర్ సేన పనిచేస్తుందని అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ప్రశ్నించే కమ్యూనిస్టులను లేకుండా చేయాలని కుట్రలు చేస్తూరు

**- కమ్యూనిస్టులను లేకుండా చేస్తామన్న వారు చరిత్రలో కలసిపోయారు - తాము వామపక్షాలుగా బీఆర్ఎస్, బీజేపీ విధానాలకు వ్యతిరేకం**

**- ప్రజల తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం- సీపీఐ జిల్లా 4వ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంభశివరావు**

**ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 8)సూర్యాపేట:**




ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నించే కమ్యూనిస్టులను ముఖ్యంగా మావోయిస్టులను లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ప్రశ్నించే ప్రతి ఒక్కరు కమ్యూనిస్టేనని అణిచివేయాలని చూస్తే ఉవ్వెత్తున లేస్తారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంభశివరావు అన్నారు. ఆదివారం స్థానిక రిధికా ఇన్ హెూటల్లో లో నిర్వహించిన సీపీఐ సూర్యాపేట జిల్లా 4వ మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టులను లేకుండా చేయాలనేది కేంద్ర ప్రభుత్వ బహిరంగ రహస్యమని వారు మాములుగానే చెబుతుంటారని మా మొదటి శత్రువు ముస్లీంలు, రెండో శత్రువు క్రైస్తవులు, మూడో శత్రువు కమ్యూనిస్టులంటూ ఆ క్రమంలో బరి తెగించి రాజ్యాంపై ప్రమాణం చేసిన ప్రభుత్వం దేశంలో శాంతి భద్రతలు కాపాడకుండా దేశంలో ఇలాంటి పరిస్థితులు తలెత్తినప్పుడు చర్చలకు పిలిచి మాట్లాడకుండా విచక్షణ రహితంగా కాల్పులు జరుపుతూ నరమేదం సృష్టిస్తుందన్నారు. చర్చలకు తాము సిద్దమని మావోయిస్టులు కోరుతున్నా మేము మిమ్మల్నీ చంపుతామని మార్చి 2026 తేదీ పెట్టి ఫాసిస్టు పాలనను ప్రభుత్వం చేస్తుందన్నారు. ఇలాంటి పాలన ఎంతో కాలం నడువాదని అలా అనుకున్న వారు చరిత్రలో కలసి పోయారని కమ్యూనిస్టులను ఎవరూ ఏం చేయలేరన్నారు. కమ్యూనిజం పెద్ద భూతమని దాన్ని లేకుండా చేస్తామన్న హిట్లర్ అంతమై పోయిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. గత ప్రభుత్వం పెట్టిన 60వేల కోట్ల బకాయిల నుంచి బయటపడడం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బందిగా మారిందన్నారు. దానికి తోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజల్లో విశ్వాసం పొందడానికి అనేక హామీలు ఇచ్చిందని వాటిల్లో కొన్ని అమలు చేసినా చెప్పుకోలేకపోతున్నందున ప్రజల్లో అసమ్మతి వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక వ్యూహం లేదని కమ్యూనిస్టులతో పాటు మేధావులు, విద్యావంతుల సలహాలు తీసుకొని ముందుకు వెళితే మంచి పాలన సాగించే అవకాశం ఉంటుందన్నారు. తాము వామపక్షాలుగా బీజేపీ, బీఆర్ఎస్ను వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ బీజేపీతో ఒక సఖ్యత ఏర్పడుతున్నట్లు కవిత మాటలతో మాకు అర్ధమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలని తాము ప్రజల వెంటే ప్రజా సమస్యలపై పోరాడుతామన్నారు. కాళేశ్వరంపై నోటీసులు ఇవ్వడం ఒకరి కుట్రలతో అయ్యేవి కావని అది అంతా సిరియస్ గా తీసుకోవాల్సిన విషయం కాదన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలన్నీ వారి కార్యకర్తలకు నాయకులకే ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన తప్పులు చేయకుండా సంక్షేమ పథకాలు అందరికి అందేలా కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లను ఇందిరమ్మ కమిటీలతో మంజూరు చేయడంతో అవకతవకలు జరిగినట్లు తెలిసిందన్నారు. ప్రభుత్వం నిష్పక్షపాతంగా పేదలకే సంక్షేమ పథకాలు ఇచ్చే ఆలోచన ఉన్నప్పటికి క్షేత్రస్థాయిలో లోపం జరుగుతుందన్నారు. కాబట్టి అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిజమైన అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు. కమ్యూనిస్టులను అంతం చేయాలనుకునే ప్రభుత్వాలు మనుగడ సాగించలేవన్నారు. ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులేనన్నారు. ఎల్లావుల రాములు, ఉత్సల నారాయణరెడ్డి, ఉపతల కోటమ్మ అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నెళికంటి సత్యం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్, ఉస్తెల సృజన జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాల ధనంజయ నాయుడు, మేకల శ్రీనివాసరావు, బద్దం కృష్ణారెడ్డి, మండవ వెంకటేశ్వర్లు, ఎల్లంల యాదగిరి, పోకల వెంకటేశ్వర్లు, హనుమంతరావు, దేవర0 మల్లేశ్వరి, బూర వెంకటేశ్వర్లు, అనంతుల మల్లేశ్వరి, బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, ఖమ్మంపాటి రాము, గుగులోత్ రాజారామ్, నిమ్మల ప్రభాకర్, బూర సైదులు, కప్పల రాము, పెంద్ర కృష్ణ, వాడపల్లి గోపి, దేశ గాని హేమలత ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవం గా నూతన ప్రెస్ క్లబ్ కమిటి ఏర్పాటు..

అధ్యక్షుడిగా పాసలాది సత్యనారాయణ.కార్యదర్శిగా పప్పుల శ్రీనివాస్.
తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్..



తిరుమలాయపాలెం మండల జర్నలిస్టుల సంక్షేమం కోసం ముందు అడుగూ పడింది.ఆదివారం మండల కేంద్రం రైతూ వేదికలో మండల జర్నలిస్టులు. నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటు సమావేశం ఏర్పాటు చేశారు. పాసలాది సత్యనారయుణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో .నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులను. ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది.మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడుగా పాసలాది సత్యనారాయణ.(నమస్తే తెలంగాణ). ఉపాధ్యక్షులుగా.పోలే పొంగు నాగరాజు (దిశ). కూరపాటి విజయ్ (ఆర్గాన్ న్యూస్). గోవింద సురేష్. (సూర్య) . ప్రధాన కార్యదర్శి గా పప్పుల శ్రీనివాస్(మనం). గౌరవ సలహాదారులు. సిరసాల సత్యనారాయణ( సాక్షి) కోశాధికారి సుందర్ రావు (ఆధ్రజ్యోతి). సహాయ కార్యదర్శి. గాదరి బాబు.(పృథ్వి).కొలిశెట్టి వేణు ( పెన్ పవర్). యడవల్లి నాగరాజు (అమ్మ న్యూస్). ప్రచార గుజ్జ రామకృష్ణ.(వార్త).లను కమిటి సభ్యులు ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు. సత్యనారాయణ, అప్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ. మాపై నమ్మకంతో మండల ప్రెస్ క్లబ్ మండల కార్యదర్శిగా ఎంపిక చేసిన తోటి జర్నలిస్ట్ మిత్రులకు. హృదయపూర్వక. తెలిపారు. కమిటీకి కట్టుబడి ఉంటామని ప్రెస్ క్లబ్ బలోపేతానికి మండల జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు పరిష్కారం చూపుతామని. ఈ సందర్భంగా తెలియజేశారు.మండల నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు. ఈ సమావేశం లో కమల వీరయ్య,పుల్లూరి ప్రభాకార్, గాదర్ వెంకన్న, కనకరాజు, గాదరి వెంకన్న, పాల్గొన్నారు,

## మంత్రి వివేక్‌ను కలిసిన నర్ర గిరి
## శుభాకాంక్షలు, ధన్యవాదాలు

దళితులకు మంత్రి పదవి కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు
హైదరాబాద్, జూన్ 8 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):



నూతనంగా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యే గడ్డం వివేక్‌ను ఆదివారం శుభాకాంక్షలతో కలిశారు శంషాబాద్ సిపిఐ మండల కార్యదర్శి నర్ర గిరి. ఇటీవల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్వహించిన క్యాబినెట్ విస్తరణలో వివేక్‌కు మంత్రి పదవి లభించడం పట్ల దళిత సంఘాలు, కాంగ్రెస్ వర్గాలు ఆనందం వ్యక్తం చేశాయి.ఈ సందర్భంగా నర్ర గిరి మాట్లాడుతూ "అణగారిన వర్గానికి చెందిన నేతకు మంత్రి పదవి లభించడం అభినందనీయం. ఇది సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం పట్ల ఉన్న తపనకు నిదర్శనం. మంత్రిగా సామాజిక న్యాయం, సమానత్వానికి పెద్దపీట వేయాలని" విజ్ఞప్తి చేశారు.గడ్డం వివేక్ రాజకీయంగా క్రమంగా ఎదుగుతూ ఈ స్థాయికి చేరుకోవడం దళితులందరికీ గర్వకారణమని గిరి పేర్కొన్నారు.అలాగే "ప్రజలు, ముఖ్యంగా అణగారిన వర్గాలకు చెందిన వారు తమ సమస్యలపై వస్తే ఎలాంటి వేధింపులు లేకుండా సహాయం అందించాలని" మంత్రిని కోరారు.ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ కూడా "అణగారిన వర్గాల అభ్యున్నతే తనకు ప్రధాన లక్ష్యం. అందుకు తగిన విధంగా అన్ని రంగాల్లో కృషి చేస్తా" అని భరోసా ఇచ్చారు.

## సహాయ పరికరాల దరఖాస్తు గడువు పొడగించాలి

నోటిఫికేషన్ సవరించకుంటే ఆందోళన తప్పదని హెచ్చరికఎన్పీఆర్డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగారెడ్డి
షాద్ నగర్, జూన్ 8 (ప్రజా గొంతుక ప్రతినిధి):



వికలాంగుల కోసం ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్న సహాయ పరికరాల దరఖాస్తు గడువును ఈ నెల 30 వరకు పొడగించాలంటూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డీ) డిమాండ్ చేసింది. ప్రభుత్వ విడుదల చేసిన నోటిఫికేషన్‌ను తక్షణమే సవరించకుంటే ఆందోళన తప్పదని కమిటీ స్పష్టం చేసింది.ఈ మేరకు రంగారెడ్డి జిల్లా ఎన్పీఆర్డీ అధ్యక్షుడు ఆశన్నగారి,భుజంగారెడ్డి మాట్లాడుతూ జూన్ 6న ప్రభుత్వం విడుదల చేసిన టీవీసీసీ/%జ%1/119/2024 నంబర్‌తో కూడిన నోటిఫికేషన్ ప్రకారం, జూన్ 7 నుండి 18 వరకు మాత్రమే ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొంది. కేవలం 11 రోజుల వ్యవధిలో అవసరమైన ధృవపత్రాలు సేకరించడం చాలా మందికి సాధ్యపడదు. ముఖ్యంగా గ్రామీణ వికలాంగులకు ఇది అసాధ్యం. దాంతో అనేకమంది లబ్ధిదారులు ఈ అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది" అని వివరించారు.భారీగా రూ.35 కోట్లు మంజూరు చేయడంపై ప్రభుత్వాన్ని ప్రశంసించిన ఆయన, గడువు పరిమితి విషయంలో సవరణ అవసరం ఉందన్నారు. అలాగే ఆన్లైన్ దరఖాస్తులతో పాటు ఆఫ్లైన్ ప్రక్రియకు కూడా అవకాశం కల్పించాలని కోరారు.వికలాంగులు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఈ పథకం, తగిన సమయం కల్పించకపోతే, వారిలో తీవ్ర నిరాశను కలిగించే అవకాశం ఉందని భుజంగారెడ్డి పేర్కొన్నారు."టీవీసీసీ చైర్మన్ ముత్తినేని వీరయ్య తక్షణమే జోక్యం చేసుకొని, సంబంధిత అధికారుల దృష్టికి సవరణ అవసరాన్ని తీసుకెళ్లాలి. లేకపోతే జాతీయ వేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం" అని హెచ్చరించారు.

## మందుబాబులకు అడ్డాగాఆలయాలు, పాఠశాలలు.


దళితుల పోచమ్మ ఆలయంలో మద్యం సీసాలు. ఆగ్రహం వ్యక్తం చేస్తున్న దళితులు.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 8 :





మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని గ్రామ శివారులో ఉన్న దళితులకు చెందిన మాత పోచమ్మ దేవాలయంలో ఆదివారం రోజున మద్యం సీసాలు లభ్యం కావడం కలకలం రేపుతున్నది. అదే విధంగా ఇదే గ్రామంలోని శ్రీరామ్ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో బీరు సీసాలు, మరో మద్యం బాటిల్, రెండు వాటర్ బాటిల్ కాలివి అక్కడ పడి ఉన్నాయి. ఇటీవల కాలంలో మద్యం బాబులు విపరీతంగా మద్యానికి బానిసాలవుతూ తాగిన మైకంలో ఏమి చేస్తున్నారో అర్థం కాక ఎక్కడపడితే అక్కడ మద్యాన్ని సేవిస్తూ, మందుబాబులు రెచ్చిపోతున్నారు. దేవాలయాలు, పాఠశాలలు ఏవి వారి కంటికి కనిపించడం లేదని,దళితులను అవమానించే విధంగా ఎస్సీలకు చెందిన మాత పోచమ్మ ఆలయం వద్ద తాగుబోతులు, మద్యం సేవించి ఆలయంలో బీరు బాటిళ్లు పెట్టడంతో దళితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా దళితులు మాట్లాడుతూ భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మందుబాబులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి, విచారణ జరిపి మందుబాబులను పట్టుకొని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే, దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 09 జూన్ 2025



# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే

ప్రజా గొంతుక జూన్ 8 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి:మండలంలో పాలవాగు గ్రామంలో ముత్యాలమ్మ,పోతురాజుల విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు కలిసి ఎమ్మెల్యేను సన్మానించడం జరిగింది.అనంతరం మండలకేంద్రంలో గద్దే బుచ్చిబాబు,అరుణ దంపతుల మనవరాళ్లు మనస్వి - కనిస్క ల ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.కమలాపురం గ్రామంలో గుజ్జుల వారి వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి,మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్,మాజీ సర్పంచ్ కారం సుధీర్,గుంపుల రవితేజ,శనగపాటి రవి మరియు మండల కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలకు నిలయాలు

మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులు మెదక్ జిల్లా రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక ( రామయంపేట జూన్ 8)

నాణ్యమైన వైద్య సేవలకు నిలయాలు మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులు తార్కానాలుగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో విస్తృతంగా పర్యటించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రి డాక్టర్లు, అధికారులతో కలియతిరిగి అందుతున్న వైద్య సేవల గురించి రోగులను నేరుగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారానే సాధ్యపడుతుందని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది హాజరు పట్టికలు, మందుల నిల్వల రిజిస్టర్, ఓపి రిజిస్టర్ , సీజనల్ వ్యాధులపై రక్త నమూనాల సేకరణ సంబంధిత రిజిస్టర్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్య సేవలపై ఆసుపత్రి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అవసరమగు మందులు నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు







# కృష్ణ లైఫ్ సెక్యూర్ హాస్పిటల్ ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ షాపూర్ పరిధిలో ఆదివారం మాజీ కార్పొరేటర్ బట్ట పాలకృష్ణ కుమారుడు బట్ట కృష్ణ నూతనంగా ఏర్పాటు చేసుకున్న కృష్ణ లైఫ్ సెక్యూర్ హాస్పిటల్ ను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గాదె వినోద్,కోలన్ రాజశేఖర్ రెడ్డి,కోలన్ జీవన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్ల చెరువు తండావాసుల సమస్యలను పరిష్కరించాలి.

సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్త పల్లి శివ కుమార్
ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 8)సూర్యాపేట:




సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుసుమవారి గూడెం, 8వ వార్డు నల్ల చెరువు తండా వాసుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈరోజు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో తండాను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండావాసులకు వారంలో ఒకరోజే మంచినీళ్లు వస్తున్నాయని, వచ్చిన రోజు కూడా అంతా మురుగునీరే వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పైపులు లీకేజీ, డ్రైనేజీ వ్యవస్థ దుర్భరంగా ఉండడం మూలాన ఈ పరిస్థితి దాపురించిందని ఆయన విమర్శించారు. మిషన్ భగీరథ నీరు రాకుండా ఆపేశారని, వారానికి ఒక రోజు వచ్చే నీటితో స్నానం చేస్తే మొత్తం చర్మవ్యాధులు వస్తున్నాయని గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలియజేశారు. డ్రైనేజీ లేకపోవడం వలన ఇళ్ల చుట్టూ మురుగునీరు చేరి, ఈగలు దోమల కాట్లతో ప్రజలు అనేక రకాల చర్మ వ్యాధులకు గురవుతున్నారని ఆయన ఆవేదన చెందారు. జిల్లా కలెక్టర్ , మున్సిపాలిటీ వారు, వెంటనే స్పందించి ఆ గ్రామానికి నీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారి దత్తత గ్రామమైన నల్లకుంట తండాలోఈ పరిస్థితి దాపురించడం సిగ్గుచేటు అన్నారు. ఆయన ఈ గ్రామాన్ని దత్తత తీసుకొని ఏం వరగబెట్టారని ప్రశ్నించారు. మున్సిపాలిటీ వారు, ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసినారు. లేనియెడల మా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, తండావాసులు సైదులు, నగేష్, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

# జననేతకు జన్మదినశుభాకాంక్షలు

పిఏసిఎస్ డైరెక్టర్ మహేశ్వరం కాడమోని ప్రభాకర్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో రైతుల సమస్యలు ఎల్లప్పుడూ ప్రజల్లో తిరుగుతూ... రైతులకు అండగా ఉంటూ... ప్రత్యేకమైన గుర్తింపును పెంపొందించుకున్నటువంటి అలాగే బిఆర్ఎస్ పార్టీ నుండి కార్యకర్తలకు ఎక్కడ ఎలాంటి సమస్య వచ్చిన వెన్నంటూ ఉండి నేనున్నాను అంటూ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటూ.. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు.. నియోజకవర్గంలో జరిగే కార్యకర్తల సమావేశాలలో.. మరియు పిఏసిఎస్ డైరెక్టర్ మహేశ్వరం రైతుల పక్షాన ఉంటూ... ఎంతోమంది అభిమానాన్ని పెంపొందించుకున్నటువంటి.. ప్రభాకర్ కి ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ.... సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్

# ఘనంగాపూర్వవిద్యార్థుల (1987-88)ఆత్మీయ,సమ్మేళనం.

ముఖ్య అతిథులుగా ఆనాటి గురువులు. ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.

38ఏళ్లక్రితంకలిసిచదివారు.ఆడుతూ,పాడుతూబాల్యాన్నిగడిపారు.

మళ్లీ08.06.2025నాడు ఒకే చోట కలిశారు. వివరాలలోకివెళితే,జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లిమండలంరామాపురంగ్రామజిల్లాపరిషత్,ఉన్నతపాఠశాలనందు1987-88బ్యాచ్,పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనాటి విద్యా బోధన చేసిన గురువులైన ఎం ఎన్ కిష్టప్ప(తెలుగుపండితుడు)కే.వెంకటరామిరెడ్డి (మేథమెటిక్స్)ఎస్.శంకర్,గౌడ్(మ్యాథమెటిక్స్)జి.వెంకట్,రాములుయాదవ్(సైన్స్,మాస్టారు)లనుసభాప్రాంగణంనుంచి దయాస్,వరకుపూర్వపు విద్యార్థులుపూలుచల్లుకుంటూసాదరంగాస్వాగతంపలికారు. అనంతరం గురువులను దయాసుమీదకుఆహ్వానించారు. తరువాతదివంగతులైన ఆ ఆనాటి గురువులు చిన్నయ్య,వహాబు,రాములు,శంకర్,రెడ్డి,అనంతరాఘవులుమరియుపూర్వపువిద్యార్థులుమాషన్న,పింజారికాశీం,తెల్ల.కాజాహుస్సేన్,ఎర్ర.కాజాహుస్సేన్,విష్ణువర్ధన్,రెడ్డిలమృతికిసంతాపసూచకంగా(రెండు) నిమిషాలుమౌనంపాటించి,బాలికలచేత,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గురువుల సమక్షంలోపూర్వపువిద్యార్థులు పరిచయ కార్యక్రమంనిర్వహించారు. అనంతరం ఆనాటి గురువులు శంకర్ గౌడ్, వెంకట్రాంరెడ్డి, వెంకట్ రాముడు యాదవ్,ఎం. ఎన్.క్రిష్టప్పలుమాట్లాడుతూ,పూర్వపువిద్యార్థులతో, గత జ్ఞాపకాలను మరియుపాఠశాలఆనాటి పనితీరు గురించి మాట్లాడడం జరిగింది. అనంతరం గురువులను ఆత్మీయంగా,అత్యంత గౌరవంగాపూలమాలలు,శాలువాలతోఘనంగాసత్కరించి,వారివారిగతఅనుభవాలనుగుర్తుచేసుకుంటూప్రస్తుతపరిస్థితులనుఒకరితోమరొకరుపంచుకున్నారు.అనంతరంఘుమఘుమ రుచులతో తయారు చేయించినవెజిటేరియన్,నాన్ వెజిటేరియన్ భోజనం చేసుకుంటూ పూర్వపు విద్యార్థులు ఒకరితో,మరొకరుపూర్వపు జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా భోజనం ఆరగించారు.అనంతరం ఫోటోషూట్ కార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమంలోపూర్వపు విద్యార్థులు,పెద్దఇస్మాయిల్, ఎద్దుల దేవేందర్ రెడ్డి,నాడగౌని.దామోదర్,రెడ్డి,జిల్లెడుదిన్నె.రాధాకృష్ణారెడ్డి,కోవెలదిన్నె తిక్కయ్య, చంద్రశేఖర్ శెట్టి, హనుమంతరావు, సత్యారెడ్డి, రాంభూపాల్ రెడ్డి,జగదీశ్వర్,రెడ్డి,ఆర్. ఎన్.వెంకటేష్,యూసుఫ్,మియా,బోయ.మద్దిలేటి, తిరుమల్ రావు, భీమేశ్వర్,రెడ్డి,తిమ్మయ్యశెట్టి,ఎం.చెన్నయ్య(గట్టు ఎంపీడీవో) ఈశ్వ రన్న, పెదబాబు,గంట పోగు నాగరాజు,ఎమ్. ఎస్.రాముడు,బుచ్చన్నమంజులత, సుజాత, తదితరవిద్యార్థులకుటుంబీకులుపాల్గొన్నారు



## రామాయణపేట మండలం అక్కన్నపేట చౌక ధరల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక పరిశీలన

ప్రజాగొంతుక (రామయంపేట జూన్ 8)






ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా పంపిణీ వ్యవస్థ కింద రేషన్ కార్డుదారులకు ఒకేసారి మూడు నెలల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అక్కన్నపేట చౌక ధరల రైస్ దుకాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. బియ్యం నాణ్యతను ఈపాస్ డివైస్ లో కొత్తగా వచ్చిన సాఫ్ట్వేర్ పని విధానాన్ని అధికారులు అడిగి తెలుసుకున్నారు. ప్రజాపంపిణీలో ఇబ్బందులు తలెత్తకుండా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారుల తదితరులు పాల్గొన్నారు.

సోమవారం 09
జూన్ 2025


RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూన్ 8 :**



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులకు హనుమకొండ జిల్లా హౌసింగ్ పిడి అధికారులతో కలిసి భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పట్టాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, మొదటి విడతలో ఇళ్లు రానివారు ఎవరూ అధైర్య పడొద్దని సందర్భంగా వారికి సూచించారు గ్రామాలలో ఏర్పాటు చేసిన సభా వేదికలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్టలేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం రూ.22 వేల 500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల కోసం ఈ సంవత్సరం కేటాయించిందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయపార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నిరోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతీ రూపాయి కూడా పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా ఇవ్వని ప్రతిపక్ష నాయకులు ఈరోజు ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేస్తుంటే చూసి ఓర్వలేక శిలాఫలకాల ద్వంసానికి పాల్పడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రభుత్వం భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే ఇటువంటి పనులకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. మేము చేస్తున్న అభివృద్ధి పనులకు అడ్డుతగిలితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం పిరికిపంద చర్య అన్నారు. బీఆర్ఎస్ గుండాయిజం మానుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాలను అందుకున్న పలువురు లబ్దిదారులు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర, పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, పిఏసిస్ డైరెక్టర్ శానం కుమార్ స్వామి, వైద్యుల వెంకట్ రాజిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్ల చక్రపాణి, దుబాసి కృష్ణమూర్తి, వలి హైదర్, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు యూత్ నాయకులు, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గురు పీఠం ప్రారంభోత్సవానికి సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 8 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం, గూడూరు గ్రామంలో నూతనంగా శ్రీ గురు పీఠం ప్రారంభోత్సవం సందర్భంగా కృషిచేసిన దాతలకు,భక్తులకు, ప్రజలకు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈనెల జూన్ 3 నుండి 5 వరకు శ్రీ గురు పీఠంలో దత్తాత్రేయ సాయిబాబా విగ్రహాల స్థిర ప్రతిష్ట, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు కృషి చేసిన భక్తులకు ప్రజానీకానికి శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. స్థిర ప్రతిష్ట కార్యక్రమంలో వేద పండితులు శాస్త్రుల వామన్ శర్మ, ట్రస్ట్ సభ్యులు పబ్బ మహేష్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్,రాజా రమణా గౌడ్, బిక్షపతి యాదవ్, హనుమంతు, యాదగిరి పాల్గొన్నారు.




## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ



శేరిలింగంపల్లి ప్రతినిధి జూన్ 08 (ప్రజాగొంతుక) : కొత్తగా రాజకీయాల్లోకి రావాలనుకునే వారు.. ప్రముఖ నాయకుడు బండారు దత్తాత్రేయ జీవనశైలిని చూసి ఎంతో నేర్చుకోవలసి ఉందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. దత్తాత్రేయ నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం తెలంగాణ ఉద్యమానికి ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో అలయ్ బలయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుడు, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ "ప్రజల కథే నా ఆత్మ కథ" పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.'ఆటో బయోగ్రఫీ' పుస్తకావిష్కరణ జరిగింది. 'ప్రజల కథే నా ఆత్మకథ' మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ఆ విష్కారించారు పుస్తక ప్రతులను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణకు అందజేశారు. దత్తాత్రేయ తన 70 ఏళ్ల జీవిత పార్శ్వాన్ని ఈ పుస్తకంలో పొందుపరిచారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ గోవింద్ తో పాటు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్, కాంగ్రెస్ నేతలు వీ హనుమంతరావు, కేకే, ఏపీ సీఎం, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ఒడిశా గవర్నర్ హరిబాబు, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, తదితరులు హాజరయ్యారు.

## అంగరంగ వైభవంగా పెళ్లిరోజు వేడుకలు



ములుగు, జూన్ 9( ప్రజా గొంతుక ప్రతినిధి):అన్నెపు ప్రభు అత్తమామలు సుదర్శన్, సుజాత దంపతుల పెళ్లిరోజు వేడుకలు ములుగు మండలంలో మేడారం సమ్మక్క సారక్క ఆలయంలో సోమవారం ఘనంగా నిర్వహించబడింది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, ఆలయ సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుక హర్షాతిరేకంగా, ఆత్మీయ వాతావరణంలోసాగింది.తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మండలి సభ్యుడు, శంషాబాద్ మండల అధ్యక్షుడు అన్నెపు ప్రభు పెళ్లిరోజు జంటను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశాడు."పరస్పర ప్రేమ, గౌరవం, నమ్మకంతో ముందుకు సాగుతున్న ఈ దంపతులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆరోగ్యంగా, ఆనందంగా కలసి నూరేళ్ల జీవించాలని ఆకాంక్షిస్తున్నా" అని అభిప్రాయపడ్డాడు.మంత్రి సీతక్క సహాయకుడు కూడా ఈ వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలిపాడు.కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి పాటలు, వినోదం, మధుర సంభాషణలతో ఈ వేడుక సాంప్రదాయబద్ధంగా సాగింది.వేడుక చివర్లో కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఇది మా జీవితంలో మరపురాని రోజు. మధుర జ్ఞాపకంగా నిలిచిపోయింది" అని ఆనందం వ్యక్తం చేశారు.



## మెగా మెడికల్ క్యాంప్ ను సందర్శించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 08 (ప్రజాగొంతుక) : హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్ నందు కిమ్స్ హాస్పిటల్ మరియు శ్రీనివాస స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో రామకృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపును శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులను, వైద్యులను అభినందించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు..ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని, రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్‌కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. కుటుంబ పోషణలో భాగంగా రోజు కూలి పనులకు వెళ్లి సరైన ఆహారం లేక ఈ కాలుష్యం వలన రోగాల బారిన పడుతున్నారని, అలాంటి వారికి ఈరోజు కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలు అందించడం చాలా గొప్ప పరిణామం అని అన్నారు..ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,నియోజకవర్గ నాయకులు నాగేశ్వర రావు,బాలకృష్ణ,వాల హరీష్,సురేష్ బాబు,ప్రసాద్ రెడ్డి,కృష్ణ రెడ్డి,రాధ కృష్ణ,వెంకట్రాంరెడ్డి,అజయ్ కుమార్,శంకర్ రాజ్,విష్ణు తదితరులు పాల్గొన్నారు%ా

## శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 08 (ప్రజాగొంతుక) : మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం బెంగళూరు నుండి విచ్చేసిన కూచిపూడి నాట్య గురువులు లాస్య ఎడార గారి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. జయము జయము, గణపతి తాళం, అర్ధనారీశ్వర సూత్రం, రుక్మిణి ప్రవేశం, గజవదాన బెదువే, ముద్దుగారే యశోద, స్వాగతం కృష్ణ, కృషం కలయ సఖి, కాదనకుతూహల తిల్లాన అంశాలను సాయి రాగ, తేజస్విని, శ్రీ లాస్య, మాన్విత, శాన్వి, అనన్య, సహస్ర, వైష్ణవి, రిత్విక, హర్షిత రెడ్డి, సాయి సాన్విక, గౌరీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## రైతులు జాగ్రత్తలు పాటించాలి



ప్రజాగొంతుక (పాపన్నపేట జూన్ 8 )రైతులు వానకాలం పంటలు పండించే క్రమంలో తగు జాగ్రత్తలు పాటించాలని తునికి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రవి,రమేష్ పేర్కొన్నారు.వికసిత కృషి సంకల్ప అభియాన్ శిక్షణ కార్యక్రమం ఆదివారం గాంధారిపల్లి గ్రామంలో నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడారు.పంటకు నాణ్యమైన విత్తనాల ఎంపిక,భుసార పరీక్షలతో అన్నదాతలకు మేలు జరుగుతుందన్నారు.కిసాన్ సారథి పోర్టల్ గూర్చి వారికి వివరించారు.ఈకార్యక్రమంలో ఐఐఆర్ఆర్ హైదరాబాద్ శాస్త్రవేత్తలు దాసు,చిన్న బాబు నాయక్,ఏఈవో జనార్ధన్ ఉన్నారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మృతి పట్ల ఎమ్మెల్యే గాంధీ తీవ్ర సంతాపం



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 08 (ప్రజాగొంతుక) : జూబ్లీహిల్స్ శాసన సభ్యులు, సోదర సమానుడు మాగంటి గోపినాథ్ అకాల మరణం అత్యంత బాధాకరం, నను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది అని, తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ శాసన సభ్యులు, సోదర సమానుడు మాగంటి గోపినాథ్ గారు అనారోగ్యంతో అయన మరణించారన్న వార్త తీవ్రంగా బాధించిందని అన్నారు. ఆయన లేని లోటు తీరనిది అని, మాగంటి కుటుంబ సభ్యులకు, శ్రేయభిలాషులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను అని, వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ముందుకు సాగాలని.. వారికి భగవంతుడు ధైర్యాన్ని, శక్తిని ఇవ్వాలని కోరుకున్నారు. ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అని ఆయన అన్నారు. మృదు స్వభావి, సౌమ్యుడు, రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చిన వారి జీవితం ఎంతో మందికి ఆదర్శం అని మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచి జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి నిత్యం ఎనలేని కృషి చేసారు అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని %ూాజ% చైర్మన్ గాంధీ తెలియచేసారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 09 జూన్ 2025

# తడ్కల్ ప్రత్యేక మండలం ఏర్పాటు ఎప్పుడూ...?

ప్రజా గొంతుక కంగ్టి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న తడ్కల్ మండలం ఏర్పాటుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని తడ్కల్ మండల సాధన సమితి సభ్యులు బీఆర్ఎస్ యువ నాయకుడు రాజ్ కుమార్ అన్నారు. మండలం ఏర్పాటు కోసం గతంలో తాము చేసిన ధర్నాకు ప్రస్తుత ఎంపి, సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి లు మద్దతు పలికాన్నారు. 15 గ్రామాలతో మనలాన్ని ఏర్పాటు చేస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం సెప్టెంబర్ 2023 లో జీవో నెంబర్ 304 ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు స్పందించి ప్రత్యేక మండలం ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక ఎన్నికల లోపు మండల ఏర్పాటు కాకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# పెద్దమ్మ తల్లి బోనాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం నూకపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరిశీలించారు.



అనంతరం నూకపల్లి గ్రామంలో జరుగుతున్న ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ జాతరలో పాల్గొన్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తినిశ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్ , దార మాదిరెడ్డి , జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, కనకట్ల జలంధర్, మిలిటరీ శీను, ముద్దం శ్రీనివాస్, మేక లక్ష్మణ్, కంచర్ల లక్ష్మణ చారి , కోరేపు వెంకటేష్, రామగిరి మురళి, మరి లక్ష్మణ్, చెలుమెల్ల భూమేష్ , బండి రవి, పివి రమణ , కంటే అరుణ్, కటుకూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ వివాహానికి పెళ్లి కానుకను అందించిన వాస్విక్ ఫౌండేషన్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచన్నపేట మండలం ,పడమటికేశవపూర్ గ్రామంలోని గండు కనకయ్యా వినోద గార్ల కూతురు రిచా వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ మరియు వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి లు గ్రామస్థులు చల్ల శ్రీనివాస్ రెడ్డి అభ్యర్థన మేరకు పెళ్ళి కానుకగా పుస్తే మట్టెలను వాస్విక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి శివరాత్రి మహేష్ ల చేతులమీదుగా వారి. ఇంటివద్ద వివాహ స్థలంలో అందివ్వడం జరిగింది.అనంతరం వారి కుటుంబ సభ్యులు అడగగానే సహాయం అందించినందుకు ఆనందాన్ని వ్యకతపరుస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాజుపేట గోపాల్, ఎర్రోళ్ల మహేష్, తమ్మల పరమేశ్వర్,గర్నేపల్లి వేణు.గంగరబోయిన నవీన్,వేముల చెందు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం ఇటికలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల లో 2006-07 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తమ జ్ఞాపకాలను, ఆనాటి మధురస్మృతులను గుర్తుచేసుకున్నారు. పాఠశాల జీవితంలో తమ మధురానుభూతులను అందరితో పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూల వర్షం తో స్వాగత పలుకుతూ ఘనంగా సన్మానించుకుంటూ వారి ఆశీస్సులు తీసుకున్నారు. తమ అనుభవాలను పంచుకున్న ఉపాధ్యాయులు ఉపన్యాసం ప్రత్యేక ఆకర్షణీయం. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. ఈ రోజు కోసం ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నామని చివరకు ఇలాంటి రోజు వచ్చిందని తెలుపుతూ, వారి మిత్రులను మళ్ళీ 18 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.అలాగే తమాతోటి విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చిన తాము అండగా ఉంటాము అని అన్నారు, పిలువగానే వచ్చిన ఉపాధ్యాయులకు తన్యవాదాలు తెలుపుకుంటూ, ఈ కార్యక్రమం ఏర్పాటు కోసం ఎంతో శ్రమించి, విజయవంతం చేసిన తమ మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

